'ఒకరికొరకు అందరు; అందరికొరకు ఒకరు'

సహకారోద్యమ విశిష్ట సందేశానికి చేనేతపరిశ్రమ ఇంకా అల్లంత దూరంలోనే వుందని వివరణ

నవంబరు 3 వ తేదినుండి 10 వ తేదివరకు 'సహకార వప్తాహం' జరిగింది. వివిధ రంగాలలో సహకారోద్యమం ముఖ్యంగా చేనేత రంగంలో ఏ దశలో నున్నది వ్యాపకర్త పేర్కొన్నారు చేనేత పరిశ్రమకు నూలు, రంగులు న్యాయమైన ధరలకు వలసినంతగా దొరికే ఏర్పాటు జరిగినప్పుడే 'ఒకరికొరకు అందరు, అందరికొరకు ఒకరు' అనే సహకారోద్యమ విశిష్ట సందేశం అమలులోనికి వస్తుందని, ఈ పని ఇంకా జరగవలసియేవుందని వ్యాపకర్త వివరించారు —సం॥

సహకారోద్యమము మూడు మూలస్థితులమీద సాపింపబడియున్నది. వారిలో మొదటి ముఖ్యమైంది 1. ఇతరుల దోపిడీకి గురికాకుండా పరస్పర సంఘటిత శక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందుట 2. స్వసహాయము 3. మిత వ్యయము భూస్వాములు, వర్తకులు, మధ్యదళారీల మోసములచే, తీవ్ర తెస్సులేక బలిగిపోయే, ప్రజలకు, రైతులకు గ్రామికులకు ఈ ఉద్యమ మొక వర ప్రసాదములాంటిది ఇట్టి పీడిత జీవితం నుండి విముక్తిహొందుటకు, యూరోపు ఖండములో 1644 లో ఈ ఉద్యమము పుట్టి, రాండేల్ సహకారోద్యకు వాయుకులచే అభివృద్ధిగాంచియున్నది. స్వేచ్ఛా పూరిత పభ్యత్వము, సమానత్వం, ఐక్యత, మితవ్యయము, స్వాతంత్ర్యములకు అనువుగా వుంది. జాతి, కుల, మత, రాజకీయ ప్రభావాలకు మూలమైన ఈ సిద్ధాంతములు త్వరలో ప్రజలలో వ్యాపించి సహకారోద్యమము క్రమక్రమంగా ప్రపంచమంతటా విస్తరించినది లైఫ్‌సర్ అను జర్మన్ మహాశయుడు ఇందులో తీసుకున్న ప్రముఖ పాత్రవలన పరపతి సహకార సంఘము లేర్పడి అట్టి సహకార సంఘాలు, సహకార బ్యాంకులచే ఆర్థిక వాణిజ్య, పారిశ్రామిక, సౌకర్యములు పెంపొందించుటకు అవకాశము లభించింది.

ఒకరికొరకు అందరు అందరికొరకు ఒకరు

"ఒకరికొరకు అందరు, అందరికొరకు ఒక్కరు" అను పరస్పర పురోభివృద్ధికి తోడ్పడుచు పవిత్రమగు నైతిక మార్గములో మానవ సంక్షేమము, సమాజ విశ్వాసము, కర్షితమైన ఈ సహకార సంఘమును మనదేశంలోనూ ఆర్థిక ఉన్నతి బడి 1892 వ సంవత్సరమునుండి క్రమక్రమంగా, అన్నిరంగాలలో వ్యాప్తి పొంది అభివృద్ధిని గాంచుచున్నది.

చేనేత పారిశ్రామిక సహకార సంఘాలు, 274 యితర సంఘాలు ఒక సహకార (పారిశ్రామిక) సంఘాల ఫెడరేషన్ 4 సహకారనూల మిల్లులు కలవు. తర్వాత 883 అత్యల్ప పారిశ్రామిక, 997 గీత పారిశ్రామిక 874 గృహ నిర్మాణ సంఘాలు మరియు వినిమయదాయుల, దంపుడు బియ్యం దర్జీ పారిశ్రామిక గానుగనూనె మొదలగు సహకార సంఘాలు, సహకార కేంద్ర గోదాము కార్పొరేషనులు యూనియనులు శిక్షణాసంస్థలు సహకార పత్రికా ఖాతాలలో వివిధ రంగాలలో పని చేయుచున్నవి. ప్రభుత్వప్రోత్సాహము మరియు ప్రజాక్షేమ ఫలితంగా మొదటి పంచవర్ష ప్రణాళికా కాలము నాటికి రెండవ ప్రణాళికాంతమునకు ఈ ఉద్యమము ద్విగుణీకృతమై దేశమంతటా వ్యాప్తి చెందుతున్నది.

చేనేత రంగంలో సహకారోద్యమం

దేశములో వ్యవసాయము తరువాత రెండవ ప్రధాన పరిశ్రమగా ఉండి రెండు కోట్లకు పైగా చేనేత పారిశ్రామికులకు జీవనాధారమైన చేనేత పరిశ్రమకు ఈ సహకారోద్యమం తగు ఆశ్రయము యిచ్చినది. మిల్లు వస్త్రములు పోటీ, పెట్టుబడిదారుల పీడన, మధ్య దళారీల మోసములలో పారిశ్రామికుడు ఉక్కిరి ఉక్కిరియై చేనేత పరిశ్రమ మనుగడకే ప్రమాదం వాటిల్లు పరిస్థితులలో బాబూజీ ఆశీస్సులతో యీ ఉద్యమము మొక్కటే శరణ్యమైనది.

ఇతరుల దయా దాక్షిణ్యములపై ఆధారపడక స్వశక్తిపై నిలబడుటకు జరిగిన ఆందోళన సంఘటిత శక్తి ప్రతిఫలంగా దేశమంతటా 10,5589 ప్రాథమిక చేనేత సహకార సంఘములు ఏర్పడి కోట్లకొలది రూపాయల నిధి వాటాల రూపములో సేకరించుకొని రాష్ట్రీయ కేంద్ర సంఘాల మార్గదర్శకత్వములో పరిశ్రమ మరియు పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పడి 1892 వ సంవత్సరమునుండి క్రమక్రమంగా, అన్నిరంగాలలో వ్యాప్తి పొంది అభివృద్ధిని గాంచుచున్నది.

శ్రీ విఠల్ రావు పావర్

[హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘాధ్యక్షులు]

కులవారికి, పేదవారికి అంతరమును తగ్గించి, సామాజిక వ్యవస్థను తీర్చిదిద్దుటకు జాతిపిత గాంధీజీ ఆశించిన నవభారత నిర్మాణానికి ప్రణాళికలు, పథకములద్వారా పునాదులు వేయబడి అన్నిరంగాల అభివృద్ధికి కృషి జరుగుచున్నది. జాతీయ జీవనమునకు సంబంధించిన అన్ని అంశములందు సాంఘిక, ఆర్థిక రాజకీయ న్యాయములు పాటించబడాలని మన రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. మనము పెట్టుకొన్న లక్ష్యాలు ఎంత ముఖ్యమైనవో వాని సాధనకు మనము అనుసరించవలసిన విధులు విధానములుకూడా అంతే ముఖ్యమైనవిగా నున్నవి.

ఇది ప్రగతి సాధన కార్యక్రమములలో ఈ సహకార విధానాన్ని కూడా ఎన్నుకొని ప్రజలు ప్రభుత్వము దీని ద్వారా వివిధ రంగాలలో అభివృద్ధిని సాధించబడుచున్నది. జాతీయ కేంద్ర సహకార సమాఖ్య, రాష్ట్రీయ కేంద్ర సహకార సమాఖ్య, జిల్లా, మరియు ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ఈ ఉద్యమమునకు సంబంధించిన వ్యవస్థ (ఆర్గనైజేషన్) జరుగుచుంది. జాతీయ, రాష్ట్రీయ, జిల్లా, మరియు ప్రాథమిక మార్కెటింగు సొసైటీలు ఫెడరేషనుల ద్వారా ఉత్పాదక క్రయ విక్రయ కార్యక్రమములు జరిపించబడుచున్నవి. పరపతి సహకార సంస్థలకేంద్ర సహకార బ్యాంకులు, సెంట్రల్ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార సంఘాలు, కేంద్రప్రాథమిక భూతనఖా బ్యాంకులు, శాస్త్రీయ మరియు విద్యా శాల పరిమితి సంఘాలుగా వ్యవహరిస్తున్నాయి ఇవి కాక క్రెడిట్ ఆర్గనైజేషన్స్ పేరిట వ్యవసాయ, వ్యవసాయేతర మరియు చిల్లర విభాగములలో ఎన్నో సహకార సంఘములు ఈనాడు పని చేయుచున్నవి

వివిధ రంగాలలో సహకారోద్యమం

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విభాగములకింద 217 మార్కెటింగ్ సొసైటీలు, 407 పాలవరకరా సహకార సంఘాలు, 10 పరిశ్రమ సహకార ఫ్యాక్టరీలు, 1164 వ్యవసాయ సహకార సంఘాల పనిచేయుచున్నవి వ్యవసాయేతరంగా ప్రధానంగా 947 మరియు నేతపనివారి సహకార సంఘాలు, 274 యితర సంఘాలు ఒక సహకార (పారిశ్రామిక) సంఘాల ఫెడరేషన్ 4 సహకారనూల మిల్లులుకలవు. తర్వాత 883 అత్యల్ప పారిశ్రామిక, 997 గీత పారిశ్రామిక 874 గృహ నిర్మాణ సంఘాలు మరియు వినిమయదాయుల, దంపుడు బియ్యం దర్జీ పారిశ్రామిక గానుగనూనె మొదలగు సహకార సంఘాలు, సహకార కేంద్ర గోదాము కార్పొరేషనులు యూనియనులు శిక్షణాసంస్థలు సహకార పత్రికా ఖాతాలలో వివిధ రంగాలలో పని చేయుచున్నవి. ప్రభుత్వప్రోత్సాహము మరియు ప్రజాక్షేమ ఫలితంగా మొదటి పంచవర్ష ప్రణాళికా కాలము నాటికి రెండవ ప్రణాళికాంతమునకు ఈ ఉద్యమము ద్విగుణీకృతమై దేశమంతటా వ్యాప్తి చెందుతున్నది.

చేనేత రంగంలో సహకారోద్యమం

దేశములో వ్యవసాయము తరువాత రెండవ ప్రధాన పరిశ్రమగా ఉండి రెండు కోట్లకు పైగా చేనేత పారిశ్రామికులకు జీవనాధారమైన చేనేత పరిశ్రమకు ఈ సహకారోద్యమం తగు ఆశ్రయము యిచ్చినది. మిల్లు వస్త్రములు పోటీ, పెట్టుబడిదారుల పీడన, మధ్య దళారీల మోసములలో పారిశ్రామికుడు ఉక్కిరి ఉక్కిరియై చేనేత పరిశ్రమ మనుగడకే ప్రమాదం వాటిల్లు పరిస్థితులలో బాబూజీ ఆశీస్సులతో యీ ఉద్యమము మొక్కటే శరణ్యమైనది.

ఇతరుల దయా దాక్షిణ్యములపై ఆధారపడక స్వశక్తిపై నిలబడుటకు జరిగిన ఆందోళన సంఘటిత శక్తి ప్రతిఫలంగా దేశమంతటా 10,5589 ప్రాథమిక చేనేత సహకార సంఘములు ఏర్పడి కోట్లకొలది రూపాయల నిధి వాటాల రూపములో సేకరించుకొని రాష్ట్రీయ కేంద్ర సంఘాల మార్గదర్శకత్వములో పరిశ్రమ మరియు పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పడి 1892 వ సంవత్సరమునుండి క్రమక్రమంగా, అన్నిరంగాలలో వ్యాప్తి పొంది అభివృద్ధిని గాంచుచున్నది.

ప్రస్తుతం నిలుకడకాలేక పోతున్నది. నూలు, కూలి కోరుగా కొడుతున్నది. ఉరుములకు, మెరుపులకు అంతేలేకున్నది. జగజ్జనుని కన్నులు మిరుమిట్లు గొల్పేలా మెరుపులు మెరుస్తున్నాయి. ఆ విపరీతమైన కాలచీకటి గ్రామస్థులకు భీతిగొల్పుచున్నది అంత భయంకరమైన చీకటిలో ఒక ఆకారము చెట్లమధ్యలనుండి కదులుచూ పోయి ఒక పడిపోయిన బావివద్దగా ఆగింది ఇంతలో మెరుపు మెరిసింది. దాని కాంతిలో ఆ ఆకారము పురుషునిదని సుస్పష్టంగా తెలుస్తుంది.

అతడు మెల్లగా బావిలోనికి తొంగి చూస్తూ ఒకమాట దానిచుట్టు తిరిగి, తన చేతిలోనున్న మల్లెపూలను చూడసాగాడు. అతని కళ్ళలుండి నీళ్ళు కారుతున్నవి. హృదయంలోని ఆవేదన, దుఃఖము ఒక్కసారిగా పెల్లుబికింది బావురుమన్నాడు. మల్లెపూలు చీటిలో తెల్లగా మెరుస్తున్నాయి. అతడు మల్లెపూలను మెల్లగా బావిలోనికి విడిచాడు. అవి నీటిలో పడి చిన్న శబ్దము యిచ్చినవి. హృదయవేదనతో అతడు బావిప్రక్కన కుంగిలబడ్డాడు. అతని మనస్సు ఎందుకో పరితపిస్తున్నది.

ప్రకృతి ఏమీ మూర్ఖురాలేదు. ఆకాశవాతావరణం, ఆకలోకం, ఒకప్పుడు ఆనందాలతో స్వర్గలోకములో విహరించిన మధుర స్మృతిని అతడు ఇంకా మరచిపోలేదు. పూర్వ సంఘటనలు జ్ఞాపకము రాసాగాయి

అతని పేరు రాఘవులు. చిన్న తనంలో తండ్రిని కోల్పోయాడు. తల్లికి ఒక్క కోడుకుమాత్రమే కలదు తల్లి పున్నంతలో దక్కు పు చెప్పించింది. నూలు ఫైనలు పూర్తిచేసి రాఘవులు కాలేజీలో చదువుటకు పట్టణం వెళ్ళాడు.

ఒకనాడు రాఘవులుతల్లి మేడమెట్ల పైనుండి క్రిందపడి గాయపడింది. రాఘవులుకు యీ విషయం టెలిగ్రాముద్వారా తెలిసింది పాపం కాలేజీ పరీక్షలు అప్పుడే. దేయుచేతే రాఘవులు తొందరగా గ్రామం వెళ్ళాడు. కాని ఏమి లాభం? తల్లి పోయింది. ఆస్తిపాస్తులను అమ్మి వచ్చిన డబ్బుతో పట్టణం చేరాడు. కాని కాలేజీ పరీక్షలు అయిపోయాయి. జేబులోని డబ్బు అయిపోయేలోగ్గా పరీక్షలు విసమించాయి గది అద్దెకూడా చెల్లించక పోవుటవలన కిరాయిపాడువచ్చి గది నుండి రాఘవులను వెళ్ళగొట్టాడు. ఉద్యోగం ఏదీ దొరకలేదు.

రాఘవులు రోడ్డు ప్రక్కనున్న ఫుట్‌పాత్ పైనుండి ఏదో ఆలోచించుకొంటూ నడుస్తున్నాడు. రిక్షావాలాలు రోడ్డంతా టకటకమంటున్నవి. కాని అతని ఆలోచనలకు తప్పించలేక పోయాయి. అతడు వంచిన తలను పైకి లేపి అటు ఇటు కలియజూచాడు ఎదురుగా "పబ్లిక్ టాయ్‌లెట్" బోర్డును చూచి మనస్సులో ఏదో హుషారు కలిగింది. బయటగా కాళ్ళీడుచుకుంటూ పోయి పాయిఖానాలో ఒక మూలనున్న మిలు వస్త్రములకుమించిన నైపుణ్యముతో ప్రసిద్ధి చెందుచున్నవి. తెలంగాణా ప్రాంతములో తయారగుచున్న పోచంపల్లి "పైఅండ్ జా" చీరలు పిడ్డి పేటు బుటా చీరలు, దేశముంతటా వ్యాపించినకీర్తులకు సైతం మాదాలు, కుతూహలమును కలిగించినవి. అంతే కాక ఈ ప్రాంతములోని తిజాచీరలు, కారిట్లు, గద్వాల జరీ బార్డరు చీరలు హిమ్రూ మసరూ, మొదలగు వస్త్రాలకు ప్రత్యేక, ఆకర్షణలతో మంచి మార్కెటును కలిగియున్నవి. ఈ అవసరమును బట్టి పెట్టి మిల్లులవారు తమ ఉత్పత్తులలో యిటువంటి కొన్ని రకాలను ఆధారంగా తీసుకొని చేనేత రకాలను కాపీచేయుచుండుట జరుగుచున్నది. మిల్లు గుడ్డల వ్యాపారస్థులు కూడ తమ దుకాణములను చేనేత వస్త్రాలయముల పేరుమార్చి కొని బోర్డులు పెట్టుకొంటూ అబద్ధపు కిరీటము యిచ్చుచూ, చేనేత వస్త్రములు విడువలకు పత్రికల ద్వారా ప్రచారము జరిపి ప్రకటన ద్వారా జరుగుచున్న ఈ పద్ధతులు వలన చేనేత పరిశ్రమకు నష్టములు గల ప్రమాదమున్నందున ఈ పద్ధతులను ఆపుటకు ప్రభుత్వము తగు చర్య తీసుకోవలసిన అవసరము వున్నది.

చౌకనంతగా లభ్యంకాని ముడిసరుకులు

అంతేకాక పరిశ్రమ యింకా అభివృద్ధి చెంది స్థిరత్వాన్ని చేకూర్చుకొనుటకు ఈ పరిశ్రమకు ముఖ్య అవసరములైన నూలు రంగులు, రసాయనములు సరళమైన సరియైన విధానములో జరుగవలసి వుంది నాణ్యమైన నూలుమిలుకు ఇంకా అభివృద్ధిచేసి, సహకార విధానములో రంగులు రసాయనములు దిగుమతి జరుపుటకు వసతి జరిగినచో పరిశ్రమ కొంతేని మేలు జేకూరగలదు. ఈ విధంగా చేనేతపరిశ్రమలో అభివృద్ధికరమైన మార్పులు తమ్ముటకు మరియు చేనేత పరిశ్రమకు కాలానుగుణ రక్షణ కలుగుటకు ప్రభుత్వం, సహకారసంస్థలు, సంఘములు ఇంకా కృషిజరపవలసియే వుంది.

దేశకాలమునుండి భారతదేశ సాంస్కృతిక అలంకారప్రాయంగా నడుచు చూచుచున్న కాట్నం, తుగ్గముకు తున్న ప్రత్యేక విశిష్టత సహకారోద్యమ ప్రగతితో సామ్యవాద సిద్ధాంతములతో పుక్కోలు మించుచున్న మనదేశములో మనుగుండుట ఇంకా అసంభవంగా గలదని అభిప్రాయము.

"మల్లెపూలు"

చెంచిపై కూలబడ్డాడు. ఆ పాయిఖానకు అట్టే చాలమంది రాయి. ఎందుకనగా అది పట్టణానికి దగ్గరనున్నది. మరియు కాడీల నిలయం.

ఒకమూల పేకాట జోరుగా సాగుతోంది. మధ్యమధ్య తగాదాలతో కందరగోళంగావుంది రాఘవులు మెల్లగా చెంచిపైనుండి లేచి బావి వద్దకు పోయాడు అందులో ఒకడు రమ్మని పైగచేశాడు రాఘవులు పైగ చేసిన వ్యక్తివద్దకుపోయి ఒకప్రక్కకూచున్నాడు. ఆ వ్యక్తి అమితమైన స్నేహభావం చూపుతూ ఒక సిగరెట్ ఇచ్చాడు అలవాటు లేదంటూ రాఘవులు తలవూపాడు. ఆ వ్యక్తి వాలకం చూస్తే అతడు అక్కడి వారందరిపై పెద్దమనిషిగా కనబడ్డాడు. అతడు రాఘవులు వైపు తిరిగి అలవాటుందా అని పేకముక్కలను చూపాడు. "లేదని" రాఘవులు మౌనం వహించాడు.

ఆట జోరుగా సాగుతున్నది. డబ్బు కుప్పలుగా పడుతున్నది. ఆ వ్యక్తి వద్ద డబ్బు పెరిగి పోతున్నది. అతడు రాఘవులును చూచి "ఉద్యోగము చేస్తున్నావా? ఎక్కడ ఉద్యోగం!" అంటు పేకముక్కలను చేతిలోనికి తీసికొంటూ అడిగాడు. "ఉద్యోగము యెక్కడా దొరకలేదు" అని ఒక్కముక్కలోరాఘవులుజవాబుచెప్పాడు. ఆ వ్యక్తి రాఘవులువైపు తిరిగి "ఉద్యోగము చేస్తావా? నెలకు వెయ్యిరూపాయలు జీతము!" అన్నాడు నోట్లకట్టలను పొంటుజేబులో పెట్టుకొంటూ, రాఘవులు సంతోషానికి అంతులేదు.

ఆ వ్యక్తి రాఘవులును వెంటబెట్టుకొని హోటలకు తీసికెళ్ళాడు. వారి

నర్మాల ధర్మయ్య

వెంబడి రాఘవులు తన జీవిత కథను వివరించిచెప్పాడు ఇద్దరూ కూడుపునిండా భోజనం చేశారు.

ఇద్దరూ అతని ఇంటికి వెళ్ళారు. రాఘవులు లోనికిపోయి అంతా ఒకసారి కలియజూచాడు. అది ఒక పెద్ద హాలు. ఒక ప్రక్క టేబులు దాని చుట్టూ నాలుగు కుర్చీలు వక్కగా అమర్చియున్నవి. టేబుల్‌పైన ఒక టేబుల్ లైట్, దానిప్రక్కన కొన్ని పుస్తకములు పడి వున్నాయి. నాలుగు గోడలప్రక్కలకు జేజే నాయకులఫొటోలు వ్రేలాడుతున్నవి పైన ఫ్యాన్లు, లైట్లు ఇవంతా చూచి గొప్పవాడని రాఘవులు అనుకొన్నాడు. "ఏమండీ మీ పేరు చెప్పలేదే" అని అన్నాడు. అతను నవ్వి "ప్రకాశరావు" అని సమాధానమిచ్చాడు.

ప్రకాశరావు, రాఘవులుని వెంట బెట్టుకొని మేడపైగల తినగదిలోనికి తీసికెళ్ళాడు.

ప్రకాశరావుకు కుయాకు ముప్పయి యేండ్లుంటాయి. పొడుగ్గా బలంగా వుంటాడు. ఎత్తుగా అందంగా ఉంటాడు. చదువుమాత్రము మ్యాట్రిక్ వైనలువరకు ఉండవచ్చునని మాటలబట్ల గమనించవచ్చు. ఈ ప్రకాశరావు తన ఉద్యోగమునుగూర్చి చెప్పసాగాడు. "నువలే నాకు ఎక్కడా ఉద్యోగము దొరకలేదు. అందువలన దొంగనోట్ల వ్యాపారము చేస్తున్నాను. నాకు నాన్న, తల్లి, ఒక చెల్లెలు ఐందరలో ఉన్నాము. కాని ఏమిబాధలో నేను మ్యాట్రిక్ తప్పి పోయాను మా నాన్న నన్ను చెడామడా తిట్టాడు. అప్పటినుండి యింటిలో నన్ను కుక్కకన్నా నీచంగా చూచేవారు. అప్పుడప్పుడు మా నాన్న చేత తిట్లుతిని యిల్లువిడిచి పారిపోయేవాణ్ణి ఒకనాడు యింటినుండి పారిపోయినది. నీవు నాకు కలిసిన పాయింటులో నీ కాకీతో స్నేహము, కాళ్ళమీద పెద్దవాణ్ణియి దొంగనోట్ల వ్యాపారము చేయు మెలకలు పెట్టాను.

కాని మేము పట్టుబడుకొనకూడదు భయము మనవాళ్ళలో కలిగింది. నేను వారికి ధైర్యము చెప్పి మిమనులు తయారుచేసి ఈ మేడక్రింద భాగములో నోటు ముద్రవేస్తున్నాము నీ పరిస్థితిని తెలిసికొని నేను ఈ రహస్యాన్ని తెలుపుతున్నాను. నీకు నెలకు యెయ్యిరూపాయలు జీతం ఇవ్వగలం. నీవు చేయవలసిన పని మాత్రము తెలివిని ఉపయోగించి చేయాలి! మేము కొన్ని నోట్లు నీకు యిస్తాము నీవు వాటినిఅసలు నోట్లని అందరినినమ్మించి పెద్ద పెద్ద నగల దుకాణములలో వజ్రాలు, వజ్రములను ఖరీదుచేసి, ఈ నోట్లను ఉపయోగించాలి.

ఇంతలో టేబుల్ గడియారము ఠంగ్ ఠంగ్ మని నాలుగు గంటలు కొట్టింది చాల ప్రొద్దు పోయిందని ప్రకాశరావు రాఘవులును వెంట బెట్టుకొని మండపం ప్రక్కనున్న చిన్న మీటునొక్కాడు. తక్షణమే గదిలోఒక వైపు లగోడప్రక్కకుతెరిగి మరిషిదూరి పోయే స్థలం ఏర్పడింది. ప్రకాశరావు, రాఘవులు యిద్దరు కలసి గోడ మధ్య నుండి లోనికి పోయారు! గోడ ఎప్పటి వలె మూసుకొనిపోయింది. ఇద్దరు మెట్లు దిగి క్రిందికి వచ్చారు. ఏదో మిషను శబ్దము ధన్ ధన్‌మని వినిపిస్తున్నది నోటను తయారుచేయు మిషను అకేఅయుంటుందని రాఘవులు అనుకొన్నాడు వారు ద్వారము దగ్గర ఆగి, తలుపు తట్టారు. ఎవరో గొళ్ళెము తీసి లోనికి దారి చూపారు. రాఘవులు, ప్రకాశరావులు కలసి మరియొక గదిలోనికి పోయారు.

నాటినుండి రాఘవులుకు, ప్రకాశరావుకు స్నేహం ఎక్కువయ్యింది.

వ్యాపారము బాగుగాసాగుతున్నది. ప్రకాశరావు రెండుమూడుసార్లు పట్టుబడి ఎల్లో తిప్పించుకొన్నాడు దొంగనోట్ల వ్యాపారము పోలీసువారికి తెలిసింది.

ఒకనాడు ప్రకాశరావును పోలీసులు అనుమానించి వెంబడించారు. ప్రమాదము జరుగునని ప్రకాశరావు భయపడి కాలులో పారిపోవ ప్రయత్నించాడు. కానిపోలీసులు వెంటబడ్డారు దొంగర, అశ్రిత మూలంగా ప్రకాశరావు కాలుకు ప్రమాదం సంభవించింది ప్రకాశరావు తలకు బలమైన గాయము తగిలాయి ఇంతలోప్రకాశరావు మేడను పోలీసులు అనుమానించి సోదా చేయగా అసలు విషయము బయటపడింది. బయటికిపోయిన రాఘవులుకు అన్ని విషయములు తెలిశాయి. ప్రకాశరావు ఆస్పత్రిలో వున్నాడు. డాక్టర్లు లాభము లేదనిచెప్పారు.

రాఘవులు చాల పశ్చాత్తాపపడ్డాడు ప్రకాశరావు స్వగ్రామం బందరు వెళ్ళాడు

రాఘవులు జంకుకూడ ప్రకాశరావు మరణవార్తను అతనితండ్రి రామయ్య చెవిలో వేశాడు ఇల్లంతా దీక్షులతో మునిగిపోయింది.

మరునాడు రామయ్యకు ప్రకాశరావు యిచ్చిన ఉత్తరము, డబ్బులు ఇచ్చాడు. రామయ్యకు డబ్బు ఇబ్బంది చాలవుంది. ఏదో సుమాస్తా ఉద్యోగం వలన ఇన్నిరోజులూ సంసారం ఎలాగో గడుపుకూడచ్చాడు. కాని ఉద్యోగము నుండి రిటైరుఅయిన వెంటనే రిస్థితులు ఇంకా క్షీణించాయి. కడుపుడికాకుండ కాంతకు చదువు చెప్పించాడు కాంతకు ఆ ఊరిలో టీచరు ఉద్యోగము దొరికింది. దానితో వారు కాలము గడుపుసాగారు. కూతురు కాంత పెండ్లికి తయారయ్యింది. కాని డబ్బు మాత్రం లేదు. చేయుచేతే రామయ్య దిగులుగా ఉంటున్నాడు. వేసినకాలము వెలువగుట వలన కాంత యింటిలో నివసించి. రాఘవులుగారు ఇచ్చిన వివరములు తెలిసికొని, తాను వెళ్ళిపోవుటకు తయారయ్యాడు. కాని రామయ్య కాళ్ళపట్టి బ్రతిమాలాడు.

నూలు ఆఖరిపరీక్షల తేదీలకు దిగ్దుటకు కాంతకు సమయము చిక్కకుండాపోయింది. ఇంటిలో ప్రొద్దుటినుండి సాయంకాలము వరకుఒక్కటేనని అందుకని రాఘవులు సహాయం చేయుటం మొదలెట్టాడు క్రమంగా ఇష్టపడి మనుకెక్కువయింది

కాంత, రాఘవులు భార్యాభర్తలు అయితే బాగుండునని రామయ్య, అనుభార్యకు మనసులో ఉబలాట పడ్డాడు.

ఒకనాడు "రాఘవులూ" అంటూ పిలిచాడు రామయ్య అతను దగ్గరకు రాగానే "నీకు తెలియుంది ఏముందిబాబూ! కాంత ఒక్కతే కూతురు. వివాహం చేయుటకు నిశ్చయించాం. నాలుగు రోజుల తర్వాత పెండ్లి ముహూర్తం ఏర్పరచాం అని అన్నాడు. రాఘవులు మధ్యలో అందుకొని, "పెండ్లికొడుకు ఎవరు, అతనిది ఏవూరు" అన్నాడు దిగ్గరకు జరిగి. రామయ్య రాఘవులు భుజంపై చెయ్యివేసి నీకంటె నాకు ఎవరున్నారు? కాంతకు నీకు పెండ్లి చేయవలెనని నిశ్చయించాము" అన్నాడు.

రాఘవులు నమ్మలేకపోయాడు. కాంత పంతోషించింది

కాంత, రాఘవుల పెండ్లి వైభవముగా జరిగిపోయింది ఒకనాడు రాఘవులు కాంతకు మల్లెపూలు కొని తెచ్చాడు

ఒకరోజు ప్రక్క యింటివారు రాఘవులు గురించి ఏదో మాటాడుకొంటున్నారు. "ఏమోకాంతభర్త కుడుద్యోగం లేదు పైగా పైకి బడాయిగా తిరుగుతాడు" అన్నది ఒకావిడ. దానికేం టీచరుపని చేస్తోంది. మగాడుమాత్రం చేయుకూడదు అంది మరొకామెన్నుక్కు. రాఘవులు వారిమాట విని చాల బాధపడ్డాడు. ఆనాడు అతని మనస్సు కలవరపడసాగింది.

కాంతను పిలిచి "ఉద్యోగము వచ్చింది పట్టణానికి పోతున్నాను" అన్నాడు రాఘవులు కాంత ఎంతో సంతోషపడింది ఇన్ని రోజులకురేమ కోరికలు ఫలించాయని రామయ్య కనులనీరు కూడ అనందపడ్డాయి.

ఆనాడే రాఘవులు పట్టణానికి బయలుదేరాడు. అతడు తిరిగి వచ్చే టప్పుడుమల్లెపూలు తెస్తానని దుఃఖంతో వున్న కాంతతో అన్నాడు

రాఘవులు పట్టణంలో టీడీల ఫ్యాక్టరీలో అసిస్టెంటు మేనేజరు ఉద్యోగంలోచేరాడు. కొద్ది నాలుగు రోజులకు కాంతకు ఉత్తరము వ్రాశాడు

ఒకనాడు కాంత యింటి ప్రక్కనున్న బావిలోనుండి నీళ్ళుతోడుతున్నది. దురదృష్టవశాత్తు కాలుజారి బావిలో పడి చని పోయింది రాఘవులుకు టెలిగ్రాము ఇచ్చారు. అతడు రక్కలు కట్టుకొని వచ్చాడు

రాత్రి అయ్యింది. చంద్రుడు తన కాంతితో ప్రకృతిని మైమరపించి దున్నాడు. కాని రాఘవుల్ని, ప్రక్కనున్న బావిని చూచి చంద్రుడు మేఘాల కెనుక దాగుకొన్నాడు. రాఘవులు బయటగాలేచి ఆఖరిసారిగా బావిలోనికి తొంగి చూచాడు. కాంత విడిచిన మల్లెపూలు బావిలో తెల్లగా మెరుస్తున్నాయి.

(సమాప్తం.)

స్వీకారం

రవీంద్ర వ్యాసావళి

(ద్వితీయ సంపుటం)

అనువాదం: రాయప్రోలు సుబ్బారావు

పుటలు: 489 వెల: రు. 9-0-0

ప్రతులకు: సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ.

షేక్స్పియర్ మాక్‌బెత్

అనువాదం: అడుసుమిల్లి పూర్ణచంద్రరావు

పుటలు: 119 వెల: రు. 2-50

ప్రచురణ: సాహిత్య అకాడమీ పక్షమున మూర్తి బుక్‌డిపో గుంటూరు.

కెరటాలు

రచన: అడుసుమిల్లి పూర్ణచంద్రరావు

పుటలు 188 వెల: రు 3 లు

ప్రతులకు: దేశికవితాకుటీరము, విజయవాడ-3

* * *

దేవాలయాలమీద బూతుబొమ్మలెందుకు?

రచన: తాపీ ధర్మారావు

పుటలు 128 వెల: రు 2-50 లు

ప్రతులకు. తాపీవారి ప్రచురణలు, విజయవాడ-2

* * *

శ్రీనివాస విలాసము

(పద్యాలు)

రచన: మలపాక రాజు సూర్య నారాయణమూర్తి

పుటలు: 24. వెల: 25 న పై

ప్రతులకు రచయిత: చీరాల జిల్లా ప్రకాశము హైస్కూలు, మొగల్తూరు (పోస్టు) ప. గో.



భీమవరం (శివరావుపేట) లో యిటీవల వరదవచ్చినప్పటి విషాదదృశ్యం.

ధరల స్థిరీకరణకై దీర్ఘకాల పథకం

నానాటికి పెరిగిపోతున్న ధరలకు అదుపు చేసే విషయమై ఇటీవల ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది. ఇంతవరకూ ఎలాగో సరిపెట్టుకొని వస్తున్న ప్రణాళికాసంఘం కూడా ఇప్పుడు దీనినిగురించి శ్రద్ధవహించడం ఆశాజనకంగానే ఉంది. విదేశాలనుంచి దిగుమతిచేసుకున్న గోధుమ వంటి ఆహార ధాన్యాలను నిలవచేసి, అత్యవసర పరిస్థితులలో విడుదలచేసినట్లయితే ధరల పెరుగుదల సమస్య తీవ్రంగా ఉండదని నమ్ముతూవచ్చాం. ఐతే తమ వాత వచ్చిన పరిణామాలు యీ నమ్మకాన్ని వమ్ముచేశాయి. ఇందువల్ల జీవన వ్యయాన్ని అదుపు చేసేందుకు గాను ఒక సమగ్ర విధానాన్ని అవలంబించవలసిన అవసరం ఏర్పడింది. నానాటికి పెరుగుతూన్న జనసంఖ్యతో బాటు జీవన వ్యయం కూడా అమితంగా పెరిగినట్లయితే దేశ ఆర్థికాభివృద్ధికీ, సమాజ సుస్థిరతకూ భంగం వాటిల్లక మానదు

ఈ సమస్యను పరిష్కరించేందుకు కొన్ని ప్రధాన విషయాల్ని పరిశీలించవలసి ఉంది. సాధారణంగా, తిండిగింజల ధరలనుబట్టి ఇతర వస్తువుల ధరలు నిర్ణయించడం జరుగుతుంది కనుక, ధరల స్థిరీకరణకై గోధుమ, పంచదార పనుకులను పెద్ద మొత్తాలలో విడుదల చేస్తూ ఉంటారు. ఆహార పదార్థాల ధరలు అదుపులో పెట్టినట్లయితే దానివల్ల మిగిలిన వాటి ధరలు కూడా నిలకడగా ఉంటాయని భావం.

ఐతే అందుబాటులోఉన్న తిండిగింజలను తమ దుకాణాలకు సరఫరా చేసే సక్రమమైన పద్ధతిలోనూ, సరియైన అజ్ఞాయిషీక్రింద విడుదల చేసినట్లయితే, ఈ పద్ధతి పనిచేస్తుంది. అన్నిటికంటె మనకి అధికంగా లభిస్తున్నది గోధుమ. అమెరికానుంచి టిక్ 480 పథకముక్రింద తీసిని మనం దిగుమతి చేసుకుంటున్నాం. కాని దేశంలో పశ్చిమప్రాంతంలోనూ, మధ్య భారతంలో కొన్ని ప్రాంతాలలోనూ తప్ప మిగిలిన ప్రాంతాల్లోనూ, దక్షిణదేశంలోనూ గోధుమ వాడకం ఎక్కువ లేదు. వీటిలో ప్రధానావసరమైన వరి లోటుగానే ఉంది. విదేశాలనుంచి దిగుమతి చేసుకొన్న కొద్దిపాటి బియ్యం ఇవుడు దుకాణాలద్వారా పంపిణీ అవుతున్నది పరిపంట ఎక్కువగా ఉన్న ఆంధ్రరాష్ట్రంలోకూడ కొన్ని ఇబ్బందులున్నాయి. ఇవన్నీ ధరల పెరుగుదలకు దారితీస్తున్నవి. ఇవి కాకుండా ఇతర వస్